


ఆకాశంలో పశ్చిమదిశ జేగురు రంగు పులుముకుంది. నలుదెసలా క్రమ్ముకొస్తున్న చీకట్లని చూసి ఆందోళనగా త్వరితంగా తమ తమ నెలవులకు సాగిపోతూన్నయ్ పక్షుల సమూహాలు.

ప్రయాణపు బడలికతో పగలంతా నిద్రపోయిన నాకు ప్రకృతి ఎంతో అందంగానూ, ఆహ్లాదకరంగానూ, కళాత్మకంగానూ గోచరించింది. నిర్మలాకాశంలో దూరాన వో నక్షత్రం తళుక్కుమంటూ మెరిసింది. చటుక్కున రాజేశ్వరి గుర్తు కొచ్చింది నాకు.

"నీ కళ్లల్లోని వెలుగంతా రాశీభూతమై మంటి వెలుగుతోంది అదిగో రాజీ!" అంటూ తన వ్రేలితో— భావావేశంగా చూపిన ఆ రోజున—

కిలకిలా నవ్వింది రాజేశ్వరి.

"నా కళ్లల్లోని వెలుగుకీ— ఆకాశంలోని ఆ నక్షత్రానికీ ఎన్ని లక్షల— కోట్ల యోజనాల దూరమో ఆలోచించావేం? ఏదైనా ఉపమానం అన్ని విధాలా అతికేలా వుండాలి!"

"నా హృదయగత భావావేశం మాటలలో వ్యక్తించలేనిది, ఒకరికి అర్థంకానిది! నిన్ను చూస్తుంటే.........."

"కాని వో సంగతి! ఎంత అర్థం కాకుండా వర్ణిస్తే, అది అంత అద్భుతమైన కవిత్వం అన్నమాట! కనుక నీవూ ఒక నవకవివే!

"నవకవీ! .........

వో నవకవీ!

వ్రాయవోయి కవిత్వం!

పాడవోయి ఒక భావగీతం!!"

మంద్ర మంద్ర స్వరంతో—పరిహాసపూర్ణంగా నాడే రాజేశ్వరి!—నవ్య చైతన్య స్రవంతి!

అపూర్వమైన వ్యక్తిత్వంగల పరిపూర్ణ స్త్రీ మూర్తి!!

వెళ్లాలి! వెళ్లాలి!— చూసి రావాలి! మనసు తొందర చేస్తుంటే—

"అమ్మా! అలా వెళ్లివస్తానమ్మా!" అన్నాను గట్టిగా లోపలికి వినిపించేలా.

"చీకటి పడుతుంది రాధా! ఇప్పు డెక్కడికి? ఇవాళ కార్తీక పౌర్ణమికదూ! దీపాలు వెలిగిస్తాను చూడవూ?" అమ్మ లోపలినుంచి వస్తూ అడిగింది.

"ఇప్పుడే వస్తానమ్మా! అదిసరే— మరి పేరంటాళ్లు వస్తారేమో?" సంకోచంలో ఆశ తళుక్కుమనగా అమ్మవైపు ఆత్రంగా చూసేను.

"వస్తే ఏంరా? నీకు తెలియని వాళ్లు ఎవరున్నారని? శాంతమ్మత్తయ్యా, కనకమ్మదిని, మంగమ్మ అమ్మమ్మా......"

మధ్యలో కలుగజేసుకుని—

"రాజేశ్వరి రాదామ్మా?" అన్నాను ధైర్యంచేసి.

"అది ఈరోజు ఉపవాసం వున్నదిట! దీపాలు వెలిగించుకోవాలని......వీలుపడితే వస్తానని కబురు చేసింది. నువ్వుగాని అక్కడికి వెళుతున్నావా?"

పసిగట్టిన అమ్మవైపు చూసే ధైర్యంలేక....

"లే......లేదమ్మా! సూర్యం రమ్మని కబురు చేస్తే........"

"సరే వాయనా! పెంద్రాళే రా! అసలే పల్లె

టూరా— వీధులు చీకటిగా వుంటయి. నీకు అలా వాటు తప్పిందాయిరి."

మెల్లిగా వీధిలోకి జారుకున్నాను.

పెరట్లో తులసికోటముందు ముత్యాల్లా ముగ్గులు తీర్చిదిద్ది—ప్రమిదలు వెలిగించి—శ్రావ్యంగా పాటపాడుతోంది రాజేశ్వరి.

ఆ దీపాల వెలుగులో పాలరాతి శిల్పంలామెరుస్తూ పవిత్రభావం కలిగించేలా— గోచీ పోసకట్టిన చీరె—పెద్దకుంకుమబొట్టు, కాళ్లకు పసుపు—పెద్ద ముత్తయిదువలా తులసికి ప్రదక్షిణాలు చేస్తోంది. నన్ను చూసి నవ్వింది.

"సమయానికే వచ్చావు నాయినం వృచ్చుకో తాధమ్మా!"

అప్పటి చిలిపితనం ఇంకా చిందులాడుతూ వున్నది. కిలకినవ్వుల నిర్మలత్వం ప్రస్ఫుటంగా వ్యక్తమవుతోంది.

ఆమె వేసిన పీటమీద కూర్చుంటూ నేనూ నవ్వాను.

"అప్పటికీ— ఇప్పటికీ నీలో మార్పులేదు రాజీ!"
"కాని రాధా నీవు మారిపోయావు సుమా! ఇంతింత పెద్ద మీసాలు ఎవర్ని భయపెట్టటానికి?" తిరిగి వూపిరాడకుండా ఒకటే నవ్వు!

హాయిగా నేనూ నవ్వాను—

కొద్దిసేపు నిశ్శబ్దంగా గడిచిపోయింది. రాజేశ్వరి పూజను శ్రద్ధతో గమనిస్తున్నాను. పూజ పూర్తిచేసుకుని నావైపు తిరిగి నవ్వుతూ—

"ఇంకా నిద్రమత్తు వదల్లేదా? అలా వెర్రిగా కూర్చున్నావేమిటి? వోయ్! రాధాకృష్ణుడయితే తన సుప్రభాతం!"

"నీపూజలోని ఏకాగ్రతను వీక్షిస్తున్నాను రాజీ! నీలో ఇంత నిశ్చలత, కుదురు ఎలా వచ్చినయ్యా అని యోచిస్తూ!"

"తెల్లవారుఝ్లా ఇలా యోచిస్తూనే కూర్చో! ఇందా! ప్రసాదం తీసుకో!"

చేతులు చాపాను.

జామపండు ముక్కలు, వడపప్పు, అరటిపండు ముక్కలు, కొబ్బరి కలిపిన ప్రసాదం దోసిలినిండా పెట్టింది.

"ఇదంతా తినటానికేనా?" ఆశ్చర్యంగా ఆమెవైపు చూస్తుంటే ఫక్కున నవ్వి—

"ప్రసాద భక్తులుంగారూ! నాదగ్గర నటించకండి! తమరు చిన్నప్పుడు శివుడి గుళ్లో ఎన్నిసార్లు ప్రసాదంకోసం ఎగబడేవారో నాకు గుర్తుంది." అన్నది తనూ వో పీట నా కెదురుగా వేసుకుని.

"కాని నేను మారిపోయానని నీవే అన్నావు కదూ?" తీశాను దెబ్బ!

"మనిషి మారింది. మనసు ఎదగలేదుసుమా!"

"అదినరే! ఇంకా పాలంనుంచి రాలేదా శ్రీవారు" కుతూహలంగా, నలుదెసలా కలయజూస్తూ అడిగాను.

"వస్తారు! అంత తొందరపడ్తావేం? ఇంకా ఏడయినా కాలేదు టైము!"

"కాని చీకటిపడింది—ఇంకా పొలమే?"

ఇంత అందమయిన భార్యకు దూరంగా—బయట గడుపుతూన్న ఆ వింత మనిషిని చూడాలనిపించింది.

"పొలంకాకపోతే పుట్ట! నీ కీ ఆసక్తి ఎందుకో నాకు తెలుసు! నన్ను పరీక్ష చేయాలని వచ్చావా ఏం? ఈరోజా??"

గంభీరంగా మారిపోయిన ఆమె ముఖం వైఖరి గమనించి—ఆశ్చర్యపోయేను.

"నువ్వెందు కలా భావిస్తున్నావు? స్నేహపురస్కరంగా పలుకరిద్దామనివచ్చాను!" నన్ను నేను సమర్థిస్తూ అన్నాను.

"రాధా! నువ్వెంత అమాయకుడివి! విడమర్చి చెప్పితేకాని అర్థం చేసుకోలేవా?"

"నువ్వనేదేమిటి రాజీ?" సూటిగా అడిగాను తలెత్తి ధైర్యంగ చూస్తూ. అంతా నాకు వింతగా వున్నది. నే అడిగినదానిలో అపరాధమేమిటో తెలియటంలేదు.

"మా వారిని గురించి వినలేదా?" స్వరంతగ్గించి ఎటో చూస్తూ అడిగింది రాజేశ్వరి.

లేదన్నట్లు తల అడ్డంగా తిప్పేను.

నిట్టూర్చింది. క్షణంలో ఆమె ముఖకమలం మీద తిరిగి నవ్వుల పువ్వులు విరిశాయి.

"రేపు మధ్యాహ్నం సావకాశంగా రా రాధా! పరిచయం చేస్తాను."

"అంటే నన్నిప్పుడు వెళ్లమని అర్థమా?"

దీనంగ తలవూపింది కాదన్నట్లు.

"నన్నర్థం చేసుకో రాధా! నీ రాజీ నీకు క్రొత్త విషయమా? అలా ఎన్నడయినా శాసించగలవా?"

"గలవు రాజీ! శాసించగలవు! తలుచుకుంటే శిక్షించగలవు కూడా!" అనుకున్నా మనసులో.

"నేనే పొరబడ్డాను. నువ్వు మారవు రాజీ! మనిషికాదు—మనసు!" అన్నా ఎత్తిపొడుస్తూ.

"ఒప్పుకుంటాను. అప్పటి జీవితం వేరు. ఇప్పటి జీవనం వేరు. మధ్యకాలంలో ఎన్నో అనుభవాల మైలు రాళ్లు మనసు ఎదగటానికి దోహదం చేసినయ్. ఏమైనా గతం సుఖప్రదమైనది రాధా!"

"వర్తమానం గడ్డుగా వున్నదా?" లోతుగా చూడటానికి ప్రయత్నించాను.

ఆ దీపాలకాంతిలో శుష్కహాసం చేసిన రాజేశ్వరి మూర్తిని జన్మలో మరిచిపోలేను.

"వ్యర్థమైన ఆసక్తితో మంరొకరి జీవితంలోకి తొంగిచూడ ప్రయత్నించి నీ విలువపోగొట్టుకోకురాధా! నేనే ఒకరోజు నీతో ప్రస్తావిస్తాను! నీవంతట నువ్వు అడిగితే నా హృదయం మండిపోతుంది. ఈ ప్రపంచంలోని ఒక సామాన్యునిగా నిన్ను భావించుకోలేను."

రాజేశ్వరి నాకు అర్థం కాలేదు!

ఆమె మాటలూ అర్థంకాలేదు.

మొదటినుంచీ లోతుగా మాట్లాడే స్వభావం! ఆమె అందించిన బాదం ఆకులో ప్రసాదం భద్రపరచి లేచి నిలుచున్నాను — శలవు తీసుకోటానికి చిన్నంగా.

"రేపు తప్పకుండా రా—రాధా!"

"అలాగే— అతనొచ్చేవరకూ ఒక్కదానివేనా?" సందేహిస్తూ చూశా నామె వైపు.

"అవును భయం దేనికి? అయిదేళ్లుగా జరుగుతున్నదేగా!" తేలికగా నవ్వింది.

"అన్నట్లు నీవాయినం నా కిస్తానంటివిగా?"

"ఫారిన్ రిటర్న్డ్‌గారికి మా పల్లెటూరి ఆతోరాలు మోటుగా వుండవూ?"

"లేదు! ముచ్చటగా వుంటయ్!"

"సరే అయితే—ఆ వంట ఇంట్లో నా మడి చీరె పంకిన వున్నది. కట్టుకుని వస్తారా రాధమ్మగారూ?"

మనసారా నవ్వుకున్నాం.

అంతంతఇంట్లో ఒక్కతే— అతనొచ్చే వరకూ గడుపుతూన్న రాజేశ్వరి నిజంగా అఖండ సాహసవంతురాలు అన్పించింది.

జోళ్లు తొడుక్కుని—

"వస్తా రాజీ!" అన్నా చివరిమాటగా.

అంతే!

'ట్రాంబే ఎటామిక్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్'లో ఉద్యోగానికి నన్ను సెలక్టు చేసినట్లు, వెంటనేవచ్చి జాయినవమని టెలిగ్రాం వచ్చింది. ఉదయాన్నే మరుసటిరోజు వెళ్దామనుకున్న నాకు— మళ్లీ ఆరు సంవత్సరాలవరకూ వీలుపడలేదు— రాజేశ్వరిని కలుసుకోవటం.

ఇక్కడ రాజేశ్వరిని గురించి కొంత మీకు చెప్పాలేమో!

బాల్యంనుంచీ ఇద్దరం ఆటలలో— పోట్లాటలలో జమాజట్టీల్లావుండేవాళ్లం. నాకంటే నాలుగేళ్లు పెద్ద రాజేశ్వరి. నా చెవి మెలిపెడ్తూ నామీద అధికారన్ని చెలాయించింది రాజేశ్వరి. మా ఇంట్లో ఎంతో చనువుగా తిరుగుతూండటం మూలాన అడ్డూ ఆపూ లేకుండా నన్నేడిపించేది. నా దగ్గర ఎంత అధికారన్ని చూపేదో— ఇంటదగ్గర అంతటి వినయంగానూ, భయపడుతూ పనితిల్లి చెప్పు చేతల్లో వుండేది.

నన్ను చెవి మెలిపెట్టినప్పుడల్లా— "మామ్మతో చెబుతానుండు!" బెదిరిస్తూ అనేవాడిని. "చెప్పుకో వోయ్! నాకేం భయం?" అనేది ధీమాగా. ఎనిమిదో ఏడు నిండకముందే ఒడుగుచేసి పెళ్లి చేయించారు నాకు మా నాన్న.

ఎప్పుడూ నా పిలకని ఎగలాగి పట్టిచ్చేది రాజేశ్వరి. పరధ్యాన్నంగా వుంటున్న సమయాల్లో వెనుకగావచ్చి పిలకపట్టి గట్టిగా గుంజేది. కళ్లల్లో నీరునిండి— బాధగా తల నిమురుకుంటూ—

"నువ్వు రాజేశ్వరివా? మహంకాళివి, వోరి రమ్మవు, దయ్యానివి, బ్రహ్మరాక్షసివి" అక్కసుగా, రోషంగా తిట్టేవాడిని నేను. నేను తిట్టిన కద్దీ నవ్వేది.

"వోయ్ విప్రవాడా నా పేరులోనే అన్నీ ఇమిడి వున్నాయ్. నేనే అన్ని అవతారాలూను. నువ్వు ఎంత తిట్టినా—అవి తిట్లు కాదు నా నామాక్షరాలు" అనేది స్టైగా.

ఎటూ చేయలేని పరిస్థితుల్లో ఉడుక్కుని పిచ్చివాడిని—చూస్తూ. నాకంటే బాలేదు పెద్దయినప్ప

**రాజేశ్వరిని కొట్టేశా.**

ఆరోజున చెరువులో స్నానంచేసి—సాయం సంధ్య నిర్వర్తిస్తున్నాను. నా వెనుకాల నెమ్మదిగా చేరి పిలకపట్టి లాగింది. ఎన్నడూ లేనికోపం ముంచుకొచ్చింది. ఒళ్ళో తెలిపిందని కసి. గబ గబా రాజేశ్వరి ఇంటికెళ్ళి వాళ్ళమ్మకి చెప్పేసి—

"నేను మడిగట్టుకుని సంధ్యావార్చుకుంటుంటే పిలక పట్టుకు లాగిందని' ఫిర్యాదు చేసేను. ఆరోజున రాజేశ్వరి తిన్న దెబ్బలు, తిట్లు నా అపరాధాన్ని జన్మలో మరువు రాకుండా చేసేయి.

మరునాడు రోడ్డుమీద—చేతులమీద వాతలు తేలిన శరీరంతో ఆమెను కన్పించిన సమయంలో ఎంతో సిగ్గువేసింది రాజేశ్వరిని కావలించుకుని బావురుమని ఏడ్చాను.

"సిగ్గులేదూ ఏడవటానికి? ఆడదానివా? అందుకే మధ్యన నువ్వేడవడం దేనికి. దెబ్బలుతిన్న దాన్ని నేను బాగానే ఉన్నాను" అన్నది చల్లగా ఓదార్చేస్తూ.

"నా మూలాన కదూ నీ కిన్ని దెబ్బలు?"

"అదా నీ ఏడుపు అప్పుడప్పుడు నా కిలాదెబ్బలు తినటం, మా పిన్ని వాతలు పెట్టడం అన్నమామూలే. నీ మూలాన కాకపోయినా— ఇంకో కారణంవల్లనైనా, నా కవి లభించేవే" అన్నది తేలిగ్గా తీసేస్తూ.

"మరి నీకు ఏడుపురాదూ?"

"ఎందుకు ఏడుపు? ఆ కాసేపు పళ్ళు బిగపట్టి ఊరుకుంటే సరి"

"నీకు నెప్పివుండదూ?"

"వుంటుంది. ఆడదాన్నికదూ ఆ మాత్రం ఓర్పు వుండాలి."

నేను సంభ్రమంగా ఆమెవైపు చూస్తుండి పోయాను. కొన్ని క్షణాల తర్వాత "మరి రేపు మీ ఆయన కూడా ఇలానే కొడితే?"

సింత బిడియ పడ్డుతూ "అల్లరి పిల్లాడా" అంటూ వెంటబడి తరిమేది.

వయసుతోబాటు మా స్నేహంకూడా వృద్ధిచెంది మొగ్గ పూర్తయింది. పట్నంలో పరీక్షలు వ్రాసి వస్తున్నప్పుడు రాజేశ్వరి సాంగత్యంలో క్షణాల్ని గడిపే నాడికి మళ్ళీ కాలేజి ప్రయాణమనాలంటే భారంగా, దిగులుగా అనిపించేది. ఆరోజున.....

పొలాలగట్టుమీద విహారం చేస్తూ పద్దురం. రాజేశ్వరి సౌందర్యం—విరబూసిన వసంత వరికేళ్ళ, గులాబిరంగు వాయిల్ వోణీలో ఒడుగైక వరివరాల పైన ప్రకాశిస్తోంది. ఎందుకో రాజేశ్వరిని మళ్ళీ—మళ్ళీ చూడాలనిపించింది.

అంటుకున్న కుంతలాలను పైకి తోసుకుంటూ— "ఏమిటి అలా క్రొత్తగా చూస్తున్నావు" అన్నది నవ్వుతూ.

"నీవు గమనించలేదు. నీవు చాలా అందమైనదానవైనావు."

"అవునా. నేనూ నీ వన్నెచిన్నెలకోసం ఎదురు చూస్తున్నాను" అన్నది కొంటెగా.

"ఏమిటి నిను వొప్పించా!" నవ్వుతూనే—

"ఇది నిజమేనా? అలా చూడు. పిల్లగాలికి తల ఊపుతూ నాట్యమాడుతున్న ఆ పైరు, కంకీ, లేత పచ్చని చేలు, భ్రాంతి కలిగే ఆ [illegible]

# రాజేశ్వరి

చెప్పాలంటే తలపైకెత్తి ఈ నీలాంబరం తిలకించు! కనిపించని సౌందర్యం ఎన్నో విధాలా నన్నాకర్షిస్తూ ఆకట్టుకుంటుంది. ఈ సృష్టి, ప్రకృతి పృథ్వి, ఉదయాస్తమయాలు ఇవి మనోజ్ఞమైన సౌందర్యంగలవి — శాశ్వతమైనవీనూ. వీటన్నిటి ముందు నే నెంత? నా అందం ఎంత? ఇప్పుడు చెప్పు?"

ఏం చెప్పను? నా రాజేశ్వరి మనసు ఇంత కళాత్మకమైనదని, మనోహరమైనదని నాకేం తెలుసు? కళ్ళు ఆర్పకుండా తదేకంగా చూస్తుండిపోయాను.

"రాధా! నిన్నూ—నన్నూ గురించి నలుగురూ ఏమంటున్నారో తెలుసా?"

"ఏమనుకుంటున్నారు?"

"నువ్వు వినలేదూ? కావాలనే నన్నడుగుతున్నావా?"

కాళ్ళక్రిందవున్న గడ్డిపరక పీకుతూ అన్నది.

"నిజం రాజీ! నాకేం తెలియదు!"

"నాకు సిగ్గులేదుట, చెట్టంత మగాడివెంట మిటమిటా తిరుగుతున్నానుట!" ముఖం ఎత్తి నావైపు చూసింది —ఎర్రగా కందిపోయివున్న ఆమె ముఖం చూడగానే అస్తమయ సూర్యుడు గుర్తు కొచ్చాడు.

"మాట్లాడవేం? నీకెలా అనిపిస్తోంది?"

"అలా ఎవరన్నది? చెప్పు పళ్ళు రాలగొడ్తాను." మళ్ళీ కిలకిలా నవ్వింది.

"ఇప్పుడు పళ్ళు రాలిపోవడం నో సమస్య కాదు! మళ్ళీ కట్టించుకుంటాడు."

"పోన్లెద్దూ! అన్న వాళ్ళకు బుద్ధిలేదు!"

"తిరిగేవాళ్ళకు వుందా?"

"రాజీ!" ఆశ్చర్యంతో అంతకంటే మాట్లాడలేక పోయాను.

"అవును రాధా! లోకం నంగతి పట్టించుకోకుండా ఉండటానికి మనమేం లోకాతీతులం కాదుగా! మామూలు మానవులం! మనం ఎందర్ని ఆక్షేపించడంలేదు? అలాగే మనల్నికూడా! కాని ఇది నాకు నలుగురి దృష్టిలో పలుచన ఇష్టం ఉండదు. బహుశః ఇదే ఆఖరిసారేమో ఇలా మనం ఏకాంతంగా కలుసుకోవడం!" ఆమె గొంతు దయనీయంగా, బాధగా ధ్వనించింది.

"పిచ్చిదా! నేను ఒప్పుకోను! నువ్వు లేకపోతే నాకు పిచ్చెత్తుతుంది. నువ్వు కావాలి రాజీ! నువ్వు కావాలి!" ఆవేశంగా ఆమె చేతుల్ని నా చేతుల్లోకి తీసుకున్నాను.

"మగవాడివి! నిగ్రహం అవసరం రాధా! నే చెప్పేటంటి పరిస్థితుల్లో— ఈ విషయం చెప్తున్నానో అర్థం చేసుకో! ఎవరో అక్కర్లేదు. మా పిన్ని నన్ను అటుంకపరుస్తుంది. చాలు రాధా చాలు! ఇంతకంటే మించిన స్నేహం మనిద్దరికీ క్షేమం కాదేమో అనిపిస్తుంది. నలుగురి నోళ్ళల్లోబడి అపవిత్రం కాకుండా చూసుకోవడం మన బాధ్యత!"

"నన్ను చంపు రాజీ! అదే ఆనందం! కాని ఇలా మాట్లాడకు— నేను భరించలేను. అందర్నీ ఎదిరిస్తాం! నిన్ను వదులుకోలేను. పెళ్ళి చేసుకుందాం!"

మొండికుపడి ఆమెను దగ్గరికి తీసుకోబోయేను.

కళ్ళముందు మెరుపు కొట్టినట్లయింది. చెంప చురుక్కుమని మండుతోంది. ఆశ్చర్యంగా రాజేశ్వరివైపు చూశాను.

కోపంతో బుసలు కొడుతోందామె.

"ఛీ! నీ మగబుద్ధి ఎక్కడికిపోతుంది? లోకం అన్నదే నిజం చేశావు మూర్ఖుడా! నీకన్నా నేను పెద్దదాన్ని! సిగ్గులేదూ?— అలా మాట్లాడటానికి?"

చెంప తడుముకున్నాను. బాధ అనిపించలేదు. హాయిగా వున్నది.

"మళ్ళీ ఎన్నాళ్ళకు కొట్టావు రాజీ! నీచేతి దెబ్బలు కూడా ఎంతో మధురంగా వుంటయ్."

"అదే నాకు నీలో నచ్చని గుణం. నువ్వు మనిషివి కాదూ? అభిమానం లేదూ? పౌరుషం ఏమయింది??" ఛీత్కారం చేసింది.

"ఆవేశపడకు! ఇప్పుడేమయింది?" ప్రయత్నపూర్వకంగా నవ్వాను.

"ఇంకా ఏం కావాలి? నా మనసు మండిపోతోంది. ఇంతవరకూ నా దృష్టిలో—నువ్వు ఒక ఆత్మీయుడివి, ఉన్నత వ్యక్తివి! ఇప్పటి నీ చర్యవల్ల నీ స్థానం భ్రంశమయింది.

నా మాట శ్రద్ధగా విను రాధా! నేను కల్మష రహితమయిన స్నేహాన్ని, ఆదరాభిమానాలను నీనుండి ఆశించాను. ఇంతవరకూ అవి పొందగలిగాను కూడా. కాని—నీలో ఇలాంటి మలిన భావాలు పెరుగుతున్నాయనుకోలేదు. నిన్ను నిందించి ప్రయోజనం లేదు. నువ్వూ పురుషుడివేగా!

స్త్రీ పురుష పవిత్ర స్నేహానికి నో నిర్వచనంగా మన స్నేహం నిల్వాలని ఆశించాను. అది నా ఆశ! భగ్నమయింది రాధా! భగ్నమయింది. నువ్వు నీచపు కోరికతో— నన్ను ముట్టుకోవడమే దీనికి సాక్ష్యం. ఛీ! నేను మోసపోయాను." ఆమె కళ్ళు వర్షిస్తున్నయ్. ఇంతటి ప్రశాంత సమయంలో ఆత్మీయులుగా, పవిత్రంగా ఎన్నోకబుర్లలో, ఆ అమ్మాయి మనసు విప్పాల్సిన ఘట్టం ఇదేనా? ఇలా జరిగింది?

రాజేశ్వరి ఏడవటమా! సవతి తల్లి వాతలు పెట్టినా ఏడవని రాజేశ్వరి!

నా వల్లనేనా?

నిజంగా నాలో దురుద్దేశం వుందా?

కళ్ళు, ముక్కు తుడుచుకుంది. "వెళ్తా రాధా! నన్ను గుర్తుంచుకో!— ఒక స్నేహితురాలిగా, హితైషిగా మాత్రమే!" వెనక్కి తిరిగి గబగబా అడుగులేస్తూ వెళ్ళిపోతున్న రాజేశ్వరి!—

తెల్లబోతూ నేను!!

ఎంతటి దురదృష్టకరమైన రోజది!

తదాదిగా ఎన్నిసార్లు కబురు పంపినా రాలేనని ఖచ్చితంగా జవాబు పంపింది.

ఎంత మెత్తని హృదయమో— అంత మొండి ధైర్యం గలది.

ఎంతటి సహనశీలో— అంతటి పట్టుదలగలది..

రాజేశ్వరి సాక్షాత్కారం కోసం మనసు కిల కిల లాడేది. ఎన్నోసార్లు గుళ్ళో కనిపించి చిరునవ్వు నవ్వేది.

అంతే. అంతవరకే నాకు లభ్యమయ్యేది. ఎన్నో చమత్కారాలతో, అతిశయోక్తులతో నవ్వుగా సంబోధించుకుంటూ కలసి— మెలసి తిరిగిన నాకు ఈ వియోగం భరించరానిదే అయింది.

ఫలితం ఆ ఏడు పరీక్ష తప్పటం.

అప్పుడు రాజేశ్వరి వ్రాసిన ఉత్తరం.

"రాధా,

అఖండ తెలివితేటలుగల నీవు పరీక్ష తప్పటమా? నా కెంతో అవమానంగానూ, బాధగానూ వున్నది. ఇంతవరకూ నన్ను క్లాసులో నీ నెంబరు చూశాను. ఇప్పుడు నీ క్లాసులోనూ లేక పోవడం శోచనీయం.

ఎందుకని? ఈసారైనా శ్రద్ధగా చదువు. మనసును నీ అదుపులో వుంచుకో. పట్టుదలగా చదువు. ఇంతకంటే 'నీ రాజేశ్వరి' ఏమని వ్రాయగలదు?

సహృదయం వ్రాస్తే నా మీద ఒట్టు.
రాజేశ్వరి."

అంతే.

కానీ — "నీ రాజేశ్వరి" అన్న ముక్క నాలో ఎన్ని ఆశాజ్యోతుల్ని వెలిగించిందని!

ఆ తర్వాత యూనివర్సిటీ ఫస్టుగా పాసవటం, ఫారిన్ స్కాలర్‌షిప్ లభించటం, విదేశాల కెళ్ళి రావటం, వరుసగా అయిదేళ్ళు రాజేశ్వరి దర్శనం లేదు. తరచుగా నాకు చెప్పుతుండేవారు రాజేశ్వరి వివాహము చేసుకుంది.

అయినా రాజేశ్వరి నాది అన్న విశ్వాసం వీడలేదు. నా కంటే వయసులో పెద్దదే కావచ్చును అయితే మాత్రం!

రాజేశ్వరి అపూర్వమైన వ్యక్తి!

ఎన్ని జన్మల పుణ్యమో కలిసిన ఫలితం ఆమె!!

అనుపమాన సౌందర్య దీపకళిక ఆమె...

రాజేశ్వరి నాదే! అవును, ఎప్పటికీ నాదే!

శాశ్వతంగా దూరమయి వుండవచ్చును — అంతర్యంలో మాధురీస్వరూపం నిలిచే వున్నది.

రాజేశ్వరికి— సముద్రానికి సామ్యమున్నది. ఆమె మనసు ఎంతో లోతు, గంభీరత గలది. రాజేశ్వరి నాకు పూర్తిగా అర్థం కాలేదు. కాదు........ అర్థం చేసుకోలేదు నేను........ [illegible]

* * *

అమ్మా, నాన్నల పట్టుదల పెళ్ళికి అయిష్టంగానే అంగీకారం తెలుపవలసి వచ్చింది.

ముహూర్తానికి సరిగ్గా వారం రోజుల ముందే అమ్మ, అప్ప పెట్టి రమ్మని నాన్నగారు ఉత్తరం వ్రాశారు. వెంటనే పెట్టె సర్దుకుని బయలుదేరాను.

పెళ్ళికూతురు— మామయ్య కూతురు రేవతి. పసిమివన్నె అందం, చదువుకున్నది.

పెళ్ళి అంటూ చేసుకోవలసివస్తే ఎవర్నైతే నేమిటి?

సాయంత్రం అవుతూండగా స్టేషన్ వచ్చింది. "పచ్చని పొలాలు, పచ్చని, చిక్కని పల్లెలు, నా జన్మస్థలం మాతృభూమి"

నా రాజేశ్వరి వున్న వూరు సమ్మోహనాలతో పలకరిస్తోంది హృదయం.

వాకిట్లో పందిరికి గుంజలు పాతుతున్నారు పాలేళ్ళు. నాన్న అజమాయిషీ చేస్తూ నిల్చున్నాడు.

# రాజేశ్వరి

నన్ను చూస్తూనే లీల లోపలికి పరిగెత్తింది— వార్త అందజేయటానికి! అమ్మ ఆదరణతో మేళవించిన ఆప్యాయతా, వాత్సల్యాలు, నాన్న మమతాపూర్వక— కుశల ప్రశ్నలూ, చెల్లెలి ఆనందోత్సాహాల పలకరింపులూ—

వాహ్! ఇంతకంటే స్వర్గం ఎక్కడుంది?

ఇంతకంటె తృప్తి ఎక్కడుంది??

స్నానం, సంధ్య పూర్తయిన తరువాత లీలను దగ్గరికి పిలిచాను— రాజేశ్వరి సమాచారం తెలుస్తుందని.

"ఏమిటన్నయ్యా?" అన్నది ఆ ప్రక్కనే మంచంమీద కూర్చుంటూ.

"ఈ వూరు సంగతు లేమిటి?"

"ఏమున్నాయ్? శివాలయం ప్రక్కనే శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం వెలిసింది, క్రొత్తగా సినిమా హాలు కట్టారు, లోకల్ లైబ్రరీ పెద్దది చేశారు."

"అవిసరే లెద్దూ! రాజేశ్వరికి పిల్లలా?"

"మొన్ననే ఒక ఆడపిల్ల పుట్టి పోయింది. పాపం రాజేశ్వరి చాలా చిక్కిపోయింది. వాళ్ళాయన ఒకటే బాధపెడతాడు, మొన్న సంక్రాంతి పండక్కి పేరంటం పిలుస్తే రానేలేదు! అదేమని అడిగితే పని తీరిక లేదంటుంది. ఇద్దరేగదా! అంతపని ఏమిటో! అసలదిగాదు అన్నయ్యా! మొగుడెక్కడికీ వెళ్ళనివ్వడు, అనుమానం మనిషి....." వసపోసిన పిట్టలా వాగుతోంది లీల. నా కదేమీ వినిపించలేదు. మనసులో గాఢంగా నాటుకుంది ఒక్క ముక్క! "వాళ్ళాయన ఒకటే బాధపెడతాడు" క్రోధావేశాలతో ముఖం జేవురించింది. గుప్పెళ్ళు బిగిసినయ్. వాడే కనుక నా ఎదురుకుండా వుంటే వుంటే ఏం చేసేవాడినో!

రాజేశ్వరి ఎలా భరిస్తోంది?

ఎందుకు భరించటం?

భరించక ఏం చేస్తుంది??

నా దగ్గరకి వచ్చేస్తే?

"నువ్వు సిద్ధంగా వున్నావా?" ఆత్మ నిలదీసి అడిగి వగలబడి నవ్వింది.

"వున్నాను! అంతేగాదు నా ప్రియమైన రాజేశ్వరికోసం నిరీక్షిస్తున్నాను కూడా!"

"అవును మరి! రేవతి! రాజేశ్వరి!! చాలా బాగుంది" ఎత్తిపొడిచింది.

"నిజం! రాజేశ్వరిని త్యజించలేను. విడువలేను. ఆమెకు నాకు మధ్య సంబంధాలు దూరం కావచ్చును. కాని, ఆమె నాలోంచి తొలగిపోలేదు. ఇద్దరం అన్యోన్యంగా గడిపిన రోజులు స్మృతిపథంలో సజీవంగా వున్నయ్" నమ్మకంగా అనుకున్నాను.

"లీలా! నా గురించి అడుగుతుందా?" సంకోచిస్తూ అడిగాను.

"చాలాసార్లు! నీ క్షేమం, చదువు, ఉద్యోగం, అన్నీ అడుగుతుంది. అన్నయ్యా! నువ్వు చాలా చిన్న పిల్లాడివట!" మా రాధ ఒట్టి పసివాడు— ఈ కాలంలో జంధ్యం వుంచుకుని సంధ్యావార్చేవాళ్ళు ఎవరైనా వున్నారా? అంటూవుంటారట."

నా కెందుకో కళ్ళల్లో నీళ్ళు తిరిగినయ్. రాజేశ్వరి అభిమానం తలచుకుని ఏడుపొచ్చింది.

"రాణీ! నువ్వెవరు? మనిద్దరికీ ఈ అనుబంధం ఏమిటి?" అనేసనగా, ఆర్ద్రంగా ప్రశ్నించుకున్నాను.

పొలంమీదున్న స్నేహితులనే నెపంమీద రాజేశ్వరి ఇంటికి బయలుదేరాను. భయంవల్లకాదు. నిజాన్ని సూటిగా చెప్పలేని బలహీనత మొదటినుంచీ నాలో వున్నది. ఆ బలహీనతను అర్థం చేసుకుని— నా వ్యక్తిత్వపు ఔన్నత్యం అలాగే నిలుపుకుంటాను.

ఇల్లంతా నిశబ్దంగా, నిశ్శబ్దంగా వున్నది. వంట ఇంట్లో నుంచి సన్నని వెలుగు వస్తోంది. పిల్లిలా మెల్లగా ముందుకు నడిచాను. కొడిగట్టిన దీపపు వెలుతురులో కుంపటి ముందు వంట చేస్తూ చిన్న తడిబట్ట చుట్టుకుని రాజేశ్వరి కనిపించింది. నల్లబడిన శరీరంతో రాజేశ్వరి ఆనాటి పట్టుతేనె లాగా ఆకారముంది. చేయి తడసరకు పూపోషణ వచ్చిన రాజేశ్వరి చేయి— ఎక్కువెక్కడ చిక్కటి అంచుమీద అన్నట్టు రాజేశ్వరి చిక్కిపోయినా చెరగని సౌందర్యముతో తలుపు కేసి గుమ్మంలో నన్ను చూసి నిలబడిపోయింది నా హృదయం.

మసక్కు తిరిగి చూసింది. నన్ను చూసింది వెంటనే సంభ్రమాశ్చర్యాలతో ఉక్కిరిబిక్కిరై, "రాధా రాధా ఎప్పుడొచ్చావు? బాగున్నావా? ఏమిటి ఇంత ఆలస్యం? అప్పుడే నన్ను మరచి పోలేదు గదా? గదూ?" అన్నది ప్రేమతో నిండిపోయిన స్వరంతో ..... అంటూ వెంటనే పీట వేసి కూర్చో" అన్నది సంతోషంగా. అన్నం వడ్డించుకోవద్దు— "ఇల్లా చూడు. తలుపు పెట్టి వంట ఇంట్లో వున్నావేం ఎవరైనా వొచ్చారేమో?"

ముసిముసిగ నవ్వింది రాజేశ్వరి. ఒక్కోక్షణం యుగంలా ఆనందస్వరంగా నవ్వించాలనిపించిన—ఆ నవ్వులోని హాయి మనస్సు మైమరపిస్తుంది. అంతటి మహత్తర శక్తి వున్నదా దానిలో?

"అడగాలేను రాధా!! మా ఇంటి సంగతి దొంగలకు బాగా తెలుసు! ఇలా వాయించినారా రాదు"

నేను మరి మాట్లాడలేక పోయాను. నైపుణ్యంగా వంట చేస్తున్న రాజేశ్వరిని తిలకిస్తూ!

చిన్న తడిబట్ట చుట్టుకొని వున్న రాజేశ్వరికి మరో అర్థానికతేదు. నల్లబడినా ఆమె శరీరంలోని మెరుపు దీపపువెలుతురులో మెరుస్తోంది.

"మాట్లాడవు రాధా! సంకోచిస్తున్నావా!"

"ఏమున్నాయ్?" విస్మయముగా అన్నాను.

"నువ్వు నన్ను గుర్తుపెట్టుకుని, మన స్నేహానికి విలువనిచ్చి—నా దగ్గరికి ఇంత ఆదరాభిమానాలతో వస్తావనుకోలేదు రాధా! నీలాంటి మిత్రుడు దొరికినందుకు గర్విస్తున్నాను."

"అదేమిటి?" అన్నాను ఆమెనూ నిలదీయాలని.

"ఎప్పుడూ—మామూలు చేసిన అంతే నేను ఆకా భంగమే! పదిరోజులుగా ఎప్పుడూ చూడలేక పోయావా?"

"ఆ సంగతి చెప్పుకున్నావ్ నువ్వేయదా? ఇంత వచ్చినా మాట్లాడవు అన్నా వేమిటి?"

"నాకో క్రొత్తగాడుగా" నవ్వింది. వంటముగి సించి తేవి ఒహోస్లోకి పడ రాధా లాంతరు వెలిగించు తెస్తాను."

ఎప్పుడంగా శిరసా వహించాను. కొన్ని నిమిషాల తర్వాత వచ్చింది. పాఠ పీట పట్టుకుని లాంతరుతో. "అన్నంలోకి ఏమిటి?" ఏదో ఒకటి అడగాలి కనుక.

"కొబ్బరి పచ్చడి, పప్పు పులుసు. ఏం ఆకలిగా వున్నావా?" తల విప్పుకుంటూ తలుపు ప్రక్కగా చేరగిల పడింది.

"వుంచెపెడ్తావా?"

"నిజంగా నీకు ఆకలైతే అన్నంపెట్టలేనంత హీన స్థితిలో వున్నావా రాధా"

"ఆహా అదిగాదు తమాషా కడిగాను."

"ఏమిటో ఇదివరకు సరదాలేదు నీతో" దీటుగా స్ఫూర్తించింది.

సమయం చిక్కింది. "స్నేహం, సన్నిహితం అంటావు నీ పరిస్థితిని నాకెందుకు చెప్పవు?" సూటిగా అడిగాను.

"రాధ" అనే పేరు హారాత్పురణామానికి దెబ్బ తిన్నదానిలా పలికింది స్వరం.

"అన్నరు రాణి! నిజమైన స్నేహానికి బానిసలు వుండవు. స్త్రీ-పురుషభేదం వుండదు. విప్పి లక్ష్యాదయాల మధ్య స్నేహాలకు పరిమితులు వేరు ఉన్నాయి. దీనికి నీవు భిన్నంగా వ్యవహరిస్తున్నావు." గంభీరంగా అన్నాను.

"ఫర్వాలేదు రాధా ప్రయోజకుడివయ్యావు. అయితే నా సమాధానం విను.

అంతర్లీనమైవున్న ఆవేశాలు తొలగేదాకా— మరెంత క్షమించ లేనివి.

మైత్రి అనే దానికి అర్థం ఏమిటి?

తెలిసి అంటే నిర్వచనం విడాప్పండాలి??

ఒక్కొదకరమైన సఖ్యంతో, సరి అంగా ప్రవహించే సెలయేరు లాంటి సంభాషణలతో స్నేహం జీవం పోసుకోవాలి. హృదయ గతజ్యోతి, ఆవేదనల్ని, సిగ్గుల్ని పంచుకునే ఎటువంటి వ్యక్తి మనసుని బంధిస్తూ పూరితమయేలా చేసే ఏమిటి ప్రయోజనం?"

"వాలు రాణి నాకు సమాధానం చెప్పు. మా ఆయన నన్ను కొట్టాడని విన్నాను."

"మళ్ళీ మొదటికే వస్తున్నావు.

"అవును ఈరోజు నిజమేది తెల్చుకోవాల్సిందే. మన్నెందుకు తిరగబడవు?"

"ప్రయోజనం?"

"ఏమైనా కాని అయుండేవేది? మువ్వా మనిషి వేగా! గొడ్డులా బాదినా భరించాలనుకుంటే!"

"పశువులుకన్నా స్త్రీలకే సహనం ఎక్కువ"

"గర్వపడుతున్నావా? వాటికీ నీకూ భేదం ఏమిటి? అభిమానం మంటి కలసిన తర్వాత"..

"రాధా! నువ్వింత పెద్దమాటలు— ప్రయోగించకు. అమాయకంగా వుండి దాదం చేసే వాడినమ్మైన కష్టం"

"కష్టం ఏంలాభం? కడుపులో దాచుకుని కష్టం అంటే వాడుస్తు వింటుతుందా?"

"అంటే ఏం చేయాలంటావు?"

"పెనుగుడిని పరిష్కరించాలి నీ బానిసత్వాన్ని బట్ట పెట్టి. ప్రేమగా వుంటే మన విశ్వాసాలు లేదా సిదారి నిది"

"రాధా ఇప్పుడంటే అన్నావు మరెప్పుడూ ఇలాంటి పలుకు పలక్కు" తీక్షణంగా చూసింది.

"ఇలాంటి స్త్రీలను మార్చటం పదిమంది చలంలక్ష్యాలు, పుట్టించిన బ్రహ్మ కయినా అసాధ్యమే "ఓహో! అదానంగతి! అభాదెప్పు చలం సాహిత్యం బాగా బుర్రకెక్కించుకున్నావన్నమాట ఇందాకటి నుంచి ధోరణి అర్థం కక చస్తున్నాను. కాని ఒక విషయం రాధా! ప్రవాదమంత తేలికగాదు యుద్ధం"

"నీతో వాదించలేను. నరే నీకాష్టకు ఎవరు కర్తలు?"

"ఎవరూ కాకపోవడమే నా దౌర్భాగ్యం. నా అవమానాలు, అభిమానాలు, బాధలు, గాధలూ కోపాలూ, తాపాలు అన్నీ నాలోనే క్రుళ్ళి కృశించి, నశించిపోవాలి."

"నీకొరవే ఈమొండి పట్టుదలే ఇప్పటి నీ దుస్థితికి కారణం. నేనారోజున పొలంగట్టున..... నన్ను వివాహం చేసుకోమని........" "రాధా." గద్దించింది.

నిర్ఘాంతగా చూస్తున్నాను.

"నాకోసం ఈ నీవు కోరికే నా పరిస్థితులను వెల్లడించ లేక పోవటానికి కారణం! ఇప్పుడు తెలిసిందా? ఇకనువ్వు వెళ్ళవచ్చు!" వడివడిగా లేచినిల్చుని వంటఇంట్లోకెళ్ళి పోయింది.

రాజేశ్వరి ముందు నేను ఇప్పుడూ ఓడిపోయాను. నిశ్చలంగా, చలన రహిత ప్రతిమలా కూర్చుండి పోయాను. కొన్నిక్షణాల తర్వాత తేరుకుని ఇంటి ముఖం పట్టాను.

* * *

కేవలి సౌఖ్య సమంగా సాగిపోతుంది నా జీవితం. జ్ఞానదాత వీడుట్లో మధ్యమధ్య రాజేశ్వరి తలపుకొచ్చేది. ఆనాడు తృణీకరించుతూ, తిరస్కారంగా ప్రవర్తించిన అన్నమాటలకు మనసు అవమానంతో క్రుంగిపోయింది. ప్రయత్నంమీద మనసును ఇతరవిషయాలమీద మరలించి గడుపుతూన్న రోజులు.

పెలరోజుల సెలవులకు వెళ్ళి నేనూ, కవిత కాశీకలో గడిపి— తిరిగివచ్చాము. ప్రైవేట్ రూంలో ఉత్తరం చూస్తున్నాను. బరువుగావుండి ఎన్నో ముద్రలు పడివున్న కవరొకటి నాదృష్టిని ఆకట్టుకుంది. ఆత్రంగా చింపాను.

వి. రాధా

ఇలాచన్నుగా తప్ప మరోలా సంబోధించలేను. మన్నించు. నీకిలాంటి ఉత్తరం ఎప్పుడో ఒకప్పుడు వ్రాయవలసి వస్తుంది. అని నాకు తెలుసు కాని ఇంతత్వరలో అనుకోలేదు.

ఆనాడు నాబాధలు, పరిస్థితులు నీవు వివరించమని అడిగినావు కాదు...నేనే గెంటాను. ఇప్పుడు చెప్తున్నాను. మనసు దిట్టపరుచుకుని చదువు

కన్నతల్లిప్రేమ ఎటువంటిదో ఎరుగను—సవతి తల్లి ఆరళ్ళు తప్ప! నా కాలేజీలో అమిత ఇష్టమైనది సుబ్రహ్మణ్యమైనది నీ సమక్షమే. నీఅవజ్ఞతే నీచేత—ఆ రోజున అలాంటిమాటలు అనిపించింది.

నీ అంటే వయసులో నలుగేళ్ళు పెద్దదాన్ని! అనామటంటే శ్రీరామచంద్రమూర్తి, జానకిలను ఉదాహరణగా చెప్పవచ్చు. లోకైకసుందరుడు అప మాన పరాక్రమవంతుడు, భగవంతుడు అయిన శ్రీరామచంద్రమూర్తితో విశ్వాసరిపోలవు— జానకమ్మతో నేనూ సరితూగను.

అదీగాక -


మనసంఘ వ్యవస్థ వేరు. మన ఆచారాలు వేరు. అనాదిగా వేళ్ళు పాతుకునివున్న నమ్మకాలని, విశ్వాసాలని త్రోసిరాజనలేము. సాహసించిన ఫలితం జయప్రదంకాదు. నీ నన్నిటికీ మించినది నిన్నువిప్పుడూ అలాంటి దృష్టితో చూడలేదు. కలలోనైనా అలాంటి భావాలకు తావివ్వలేను.

నువ్వు నా తమ్ముడివి! అభిమానివి!

సన్నిహితుడివి— స్నేహితుడివి!!

అంతేకాని ప్రియుడివి, సోదరుడివి కావు— కాలేవు! కానివ్వను!!

లోకం మనగురించి తలపోసే అర్థాలకు నా మనసు మండిపోయింది. ఒకస్త్రీ—పురుషుడు స్నేహం



# రాజేశ్వరి

[illegible]? నిజం తెలిసాకే అవసరంలేదు. ఇది సమయంలో పిన్ని నన్ను చూపిన సంబంధం కాదనలేక పోయాను. నా సచ్ఛీలతను, పవిత్రతను, మంచితనాన్ని నిలుపుకోవాలంటే అదే శరణ్యం. అతను స్ఫురద్రూపి, ఉన్నవాడు! అయితే చదువులేదు. అయినా అంగీకరించాను. పెళ్లయింది. అప్పుడు నువ్వు విదేశాలలో వున్నావు.

నా వైవాహిక జీవితంలో— "నేను నా జీవితంలో ఏనాడైనా మనిషిగా జీవించానా?" అని భావికాలంలో పునస్మరణకు ఉపయోగంగా, సుఖంగా నిట్టూర్చటానికి భగవంతుడు ప్రసాదించిన రోజులు కాపురానికి వెళ్లిన క్రొత్తదినాలు! క్రమక్రమంగా నువ్వింత అదృష్టానికి తగవు అంటూ విధి పరిహసించి క్రిందికు ఈడ్చింది.

'రోగం రట్టు— ,కాపురం గుట్టు' అన్నారు. నీ నుంచి నా జీవితం మరుగు వుంచటానికి మరో కారణం కూడా వున్నది. నన్ను అభిమానంతో, ప్రేమతో, గౌరవంతో దేవతలా ఆరాధిస్తున్నావు. నాకైనా పరిస్థితులు విప్పిచెప్పి— నీదృష్టిలో పలుచనై— సాధారణ స్త్రీలా దిగజారి చులకనై పోవటం ఇష్టంలేదు. ఇందులో అనుచితం ఏమీలేదనుకుంటాను.

కాని రాధా! నేనూ స్త్రీనే! నాలోనూ కొన్ని బలహీనతలున్నాయని అనుభవం మీద తెలుసుకున్నాను.

నాభర్త నన్ను అనుక్షణం అనుమానించే వ్యక్తి! కోపం మనిషిలోని వివేచనను, మానవత్వాన్ని రూపుమాపుతుంది. పర్యవసానం ఎదుట వ్యక్తిపై చేయిచేసుకోవడం! నా విషయంలో కూడా అదే జరిగింది.

దానికి నేను బాధపడలేదు.

ఎందుకంటే ఇటువంటి బాధలు— భావికాలంలో ఎదురవుతాయని ముందు చూపుతో— నాకు పిన్ని తర్ఫీదు ఇచ్చింది.

శరీరం ఒకరోజు నెప్పి, మరో రోజు బాధ. కొన్ని సంవత్సరాలుగా అదే కార్యక్రమానికి గురి అవుతే తిండిబారిపోతుంది.

అందుకే నేను బాధపడలేదంటున్నాను!

నాభర్తలోని మరో సుగుణం— పరస్త్రీ వాంఛ!

ఎంతటి సౌందర్యవతి అయినా, సుగుణవతి అయినా 'భార్య' అవగా అతనిదృష్టిలో "పనికిరాని వాజమ్మ" లా కనపడి— దూరపుకొండలు నునుపులా ఇతరులపై వ్యామోహపడే— దౌర్భాగ్యపు భర్తలు ఈదేశంలో కోకొల్లలు. ఈ కోవకు చెందినవారు నా భర్త అవటం నా అదృష్టం కాదంటావా?

ఆయనలో ఈ జారత్వం ఒకవిధంగా నాకు మనశ్శాంతి కలుగజేసింది.

నిరంతరం అనుమాన దృక్కులతో— "అక్కడ నించున్నావేం? ఎవరొస్తున్నారని?"— "పేరంటానికా? సింగారించుకుని నలుగురూ చూడాలనా?" అనే మాటలతో మనసులో ఏహ్యభావం జనింపజేసిన అతనితో నేను సుఖించేదేముంది? తను అలస్యంగా ఇంటికి రావటానికి కారణం ఇదే!

'ఇంత ఇంట్లో నీకు భయం వేయదా' అని అడిగావు గుర్తుందా? భయం కాదు. మనశ్శాంతిగా, హాయిగా వుంటుంది నా ఏకాంతం!

ఆయన ఇంట్లో వున్నంతసేపూ— బోనులో వున్న ఎలుక పరిస్థితే!

అన్నికళలూ పరిపూర్ణంగా వున్న ఆయనని చూసి ధనలక్ష్మి భయపడి దూరమైంది.

అందుకనే మా ఇంటి సంగతి దొంగలకు కూడా బాగా తెలుసు అన్నాను నీకు జ్ఞాపకమేనా?

ఇన్ని అదృష్టాలకూ— పిల్లలనే వరదృష్టం జోడించలేదు భగవంతుడు! ధన్యురాలనే! ఎందుకంటావా?

నా కడుపున పుట్టి— నాకంటే అదృష్టవంతులు అవుతారేమో అనే దిగులు లేకుండా చేశాడు.

వాటిలోచనల వేడికి, అనుతాపాల తాకిడికి కరుగుంచి టి. బి. దేవతనన్ను వరించింది. ఇక నేను నిషిద్ధమైన వస్తువును. వంట చేయటానికి కూడా పనికిరాను. చేసిపెట్టేవారు లేరని జాలితో పుట్టింటికి సాగనంపారు శ్రీవారు.

మా నాన్న పరమపదించి ఏడాదవుతోంది. నీకు తెలియదనుకుంటాను. అయినా అయిష్టంగానే ఆదరించింది పిన్ని.— మందులిప్పించలేకపోయినా! ఇప్పుడు అక్కడినుంచే నీకీ ఉత్తరం! ఇక్కడ కాలం రోజులు క్షణాలలా దొర్లిపోతూ నన్ను మృత్యుముఖమునకు ముందుకు తోస్తూంది. వ్యాధి తీవ్రతరమయింది.— అయినా నాకెందుకో దిగులు అనిపించదు. నా అంత సుఖంగా వుండే ప్రాణి మరొకటి లేదేమో! అన్నంత నిశ్చింతంగా వుంటుంది మనసు.

రాధా! నీకీ ఉత్తరం వ్రాయడానికి అసలైన కారణం ఏమిటో తెలుసా?

నేను ఎక్కువకాలం జీవించనని నాకు తెలుసు. నిజం చెప్పాలంటే బ్రతకాలని లేదు.— విరక్తి కాదు. ఎందుకు జీవించటం? ఎవరికోసం?? భూమిమీద నేను నిర్వర్తించవలసిన పనులన్నీ అయిపోయినయ్. కాని—,

నా గురించి నీలో వున్న భావాలు నాకు తెలుసు! నీనుంచి ఏదో దాస్తున్నానని, పరాయివాడిగా భావిస్తున్నానని— నీ ఆవేదన! అహో!! వీటికి నివృత్తే ఈ ఉత్తరం!

పోతూ—పోతూ నీ మనసులోని నా స్థానాన్ని చెరిపి వేసుకోలేక నీ రాజేశ్వరి తన హృదయం నీ ముందు వుంచింది.

నాకేదో అన్యాయం జరిగిందని, నేనేదో కష్టాల పాలయ్యానని దిగులు చెందకు! నేనెప్పుడూ భవిష్యత్‌ను అందంగా, మధురంగా వూహించుకోలేదు. అవి కావాలనీ, ఇవి లేవనీ బాధపడలేదు. బహుశః ఈ కారణంవల్లనే కావచ్చును— నా సంసార విషయాలు నన్నంతగా బాధించలేదు. కుమిలి దుఃఖించలేదు. అన్నీ యాంత్రికంగా జరిగిపోయినయ్.

ఇప్పుడు అనిపిస్తుంది రాధా! మనమెవరం? నిమిత్తం మాత్రులం! ఈ భవబంధాలను త్రెంచుకుని ఎక్కడికి వెళ్తామో తెలియదు! మళ్లీ జన్మంటూ నిజంగా వుంటే— మనం మళ్లీ ఇలానే జనించి— మన స్నేహం చిరకాలంగా— పరిమళశోభితంగా— వర్ధిల్లాలని కోరుతూ,— రేవతికి ఆశీస్సులతో

నీ రాజేశ్వరి.

కాగితాలు మడిచి టేబుల్‌పై పడవేశాను. చెమర్చిన కళ్లను చేతిరుమాలతో వత్తుకున్నాను.

"రాజేశ్వరీ! నువ్వు అమృతమూర్తివి! దేవతా స్వరూపిణివి! నీ సహనశీలత ముందు నేను అల్పుణ్ణి! అవివేకిని! నన్ను క్షమించు! అపార్థం చేసుకున్నందుకు— నాకు తెలుసు! నువ్వు క్షమిస్తావన్నా!" కనుదోయి నుండి జలజలా రాలుతున్న అశ్రువులను తుడుచుకుంటూ అనుకున్నాను.

ఆతర్వాత తెలిసింది రాజేశ్వరి చనిపోయిందని. కానీ నాకు— 'సెలయేటి గలగలలో పవిత్ర మూర్తి భవించిన శ్రీమూర్తులలో, నిర్మలాకాశంలో మెరిసే నక్షత్రాలలో, కార్తీక పౌర్ణమికి వెలిగించే దీపాలలో— నవ్వుతూ సాక్షాత్కరించి "నేను అమరజీవిని రాధా!" అన్నట్టుగా అనిపిస్తుంది.

